క్లుప్తంగా

కూరగాయల సరఫరాలో సమస్యలు పరిష్కరించండి



నర్సంపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యూ కామన్ మెనూ ప్రకారం సంక్షేమ హాస్టళ్లకు కూరగాయలు సరఫరా చేయడంలో తలెత్తుతున్న సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వెజిటెబుల్ సప్లయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వేముల నవీన్, వేణుగోపాల్, గంధం విజేందర్, పుల్లూరి ప్రసాద్, బండి రవీందర్, మసూద్, రమేశ్, అంజయ్య, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దొడు బాబు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిగా ఆయన భార్య శారదకు ఆ పార్టీ సభ్యత్వ నమోదు బీమా కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోలీసు ధర్మారావు, బోడకుంట్ల ప్రకాశ్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, పూంద్ర జయపాల్‌రెడ్డి, గుర్ర రఘు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి విరాళం



సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి కుంటపల్లికి చెందిన ఇందూరి రాణి–శివారెడ్డి దంపతులు శుక్రవారం రూ.8 వేల విరాళం అందించారు. కళాశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో గత నెలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించిన విషయం తెలిసి రాణి శివారెడ్డి దంపతులు చొరవ తీసుకున్నారు. కళాశాలకు వెళ్లి విరాళం అందించారు. విద్యార్థులకు దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం అందించే దిశగా అధ్యాపక బృందం కృషి చేయడాన్ని రాణి శివారెడ్డి దంపతులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాక మాధవరావు, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

పర్వతగిరి : తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు గాయాలపాలైన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గడ్డం వెంకటనారాయణ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. ఆయన్ను స్థానికులు 108 అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఆస్పత్రికి తరలించగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకటరాజు, సొసైటీ కార్యదర్శి గడ్డం పరశురాములు, తదితరులు పరామర్శించారు.

ఆర్థికసాయం

గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండాకు చెందిన బాదావత్ విష్ణు, భూక్య బాలరాజు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన పంపించిన డబ్బును బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్ శుక్రవారం అందజేశారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : పట్టణానికి చెందిన కొండేటి సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా, సీఈఓ వెంకటయ్య శుక్రవారం రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్, నాయకులు కొత్తూరు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పర్వతగిరి : మండలంలోని మాల్యతండాలో పాల్త్య రాజారాం, భానోతు సాలి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహాలకు కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్య శ్రీనివాస్, నాయకులు భానోతు హేము, నర్సింహ, భూక్య సోమ, భూక్యా పంతులు, లాలు, ఈర్య, తదితరులు పాల్గొన్నారు.



ఎల్గూర్ రైల్వేస్టేషన్‌లో అసంపూర్తిగా ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి



చింతలపల్లి రైల్వేస్టేషన్‌లో...

ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంలో నిర్లక్ష్యం

- రెండేళ్లుగా కొనసాగుతున్న పనులు
- పట్టాలపై ప్రయాణికుల అగచాట్లు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వైనం

సంగెం : మండలంలో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. చింతలపల్లి, ఎల్గూర్ రైల్వేస్టేషన్లలో రెండేళ్ల కింద చేపట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సకాలంలో పనులు పూర్తి చేయకపోవడంతో పట్టాలపై ప్రయాణికులకు అగచాట్లు తప్పడం లేదు. రైళ్లు రెండో, మూడో, నాల్గో ప్లాట్ ఫారాలకు వచ్చిన సమయంలో వృద్ధ, వికలాంగ, మహిళా ప్రయాణికులు పట్టాలపై నుంచి దాటాల్సి వస్తున్న దుస్థితిలో మధ్యలైన్లలో గూడ్స్ రైళ్లు నిలిచి ఉంటుండగా వాటి కింది నుంచి వెళ్తున్న క్రమంలో ఇప్పటివరకు ముగ్గురు మృత్యువాత పడ్డారు. గత నెల 16న ఎల్గూర్ స్టేషన్ పాయింట్స్‌మెన్ రాసమల్ల రమేశ్ మృతి చెందాడు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా ఎన్నాళ్లు నిర్లక్ష్యం కొనసాగుతుందని ప్రజలు, ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని చింతలపల్లి, ఎల్గూర్ రైల్వేస్టేషన్లలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు అనేక ఏళ్లుగా డిమాండ్ ఉంది. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా అధికారులు రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఈ రైల్వేస్టేషన్లు వరంగల్ విజయవాడ మార్గంలో ఉండడంతో గతంలో రెండు రైల్వే లైన్లు ఉండగా రెండు ప్లాట్ ఫారాలు, నాలుగు లైన్లు ఉండేవి. గతేడాది ఈ మార్గంలో మూడోలైన్ పూర్తి కావడంతో ఈ రెండు స్టేషన్లలో నాలుగు ప్లాట్‌ఫాంలు, ఆరు లైన్లు ఏర్పాటయ్యాయి. రైళ్ల సంఖ్య సైతం విపరీతంగా పెరగడంతో మూడు లైన్లలో ఎప్పుడు ఏవైపు నుంచి ఏ రైలు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక ప్యాసెంజర్ రైళ్ల ద్వారా ఈ ప్రాంతానికి చెందిన పలువురు ప్రయాణికులు హైదరాబాద్, విజయవాడ, మణుగూరు, డోర్నకల్, రామగుండం, తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించడం పరిపాటి. రైల్వేస్టేషన్ వైపు ఉన్న ఒకటో ప్లాట్ ఫారానికి రైలు వచ్చినప్పుడు ఎక్కడం దిగడం సులభమే. కానీ రైలు రెండో, మూడో, నాల్గో ప్లాట్ ఫారాలకు వచ్చినప్పుడు వృద్ధ, దివ్యాంగ, మహిళా ప్రయాణికులు పట్టాలపై నుంచి దాటాల్సిన దుస్థితి ఉంది. ఈ విధంగా దాటుతున్నపుడు మధ్యలైన్లలో గూడ్స్ రైళ్లు ఆగి ఉంటే వాటి కింది నుంచి దాటక తప్పడం లేదు. ఈ విధంగా ప్రయాణికులు రైళ్ల కింద నుంచి పట్టాలు దాటుతున్నప్పుడు మరణాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ముగ్గురు ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. తాజాగా గత నెల (డిసెంబర్) 16న ఎల్గూర్ స్టేషన్ పాయింట్స్‌మెన్ రమేశ్ మృతి చెందాడు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రయాప్రతినిధులు స్పందించి రెండు స్టేషన్లలో రైల్వే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చూడాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



పట్టాలపై నుంచి ప్లాట్‌ఫారం ఎక్కలేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?



ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో అటువైపున్న ప్లాట్ ఫారాలపై రైళ్లు ఆగిన సమయాల్లో రైలు ఎక్కేందుకు, దిగేందుకు వెళ్లాలంటే ఆరు లైన్లు దాటాల్సి వస్తోంది. ఈ సమయాల్లో ఎటు నుంచి రైలు వస్తుందో తెలియడం లేదు. ఈ క్రమంలోనే గతంలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఇటీవల స్టేషన్‌లో పని చేసే పాయింట్స్‌మెన్ నాల్గో ప్లాట్‌ఫారంలో జెండా ఊపి స్టేషన్ వైపు వస్తుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

– ఫాతిమా, ఎల్గూర్ స్టేషన్ గ్రామస్తురాలు

ఆంగ్ల భాషలో ప్రావీణ్యం అవసరం



నెక్కొండ : విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ రత్నమాల

- ఎంఈఓ రత్నమాల

నెక్కొండ : జీవితంలో రాణించాలంటే ఆంగ్ల భాషలో ప్రావీణ్యం అవసరమని ఎంఈఓ రత్నమాల తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), తెలంగాణ ఒలంపియాడ్ (టీఈఓ) ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రత్నమాల మాట్లాడారు. ఇంగ్లీష్ భాషలో విద్యార్థులు రాణించడంలో పోటీలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం రంగారావు, మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్, ఈఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఆర్గనైజర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభావంతులకు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం గారె కృష్ణమూర్తి సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, గోవర్దన్, భోజ్యా, శిరీష, దయాకర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపలి హైస్కూల్‌లో ఎల్టా, భారతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, ఒలంపియాడ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులతోపాటు గైడ్ టీచర్లకు హెచ్ఎం ఉదయ్‌కుమార్, ఎంఈఓ సరళ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శ్రీధర్, పిన్నింటి బాలాజీరావు, మాధవి, మొగిలి, సుందర్, సతీష్‌కుమార్, రమాదేవి, జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన ఒలంపియాడ్ ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్థానిక హైస్కూల్ హెచ్ఎం ఎలగొండ రామస్వామి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, మహేశ్, రఘునాథం, రమేశ్, ఆనంద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే యువతకు ఆదర్శం



నర్సంపేట : డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ నవీన్, అధ్యాపకులు



వర్ధన్నపేట : ఇల్లందలోని ప్రభుత్వ స్కూల్‌లో..



నర్సంపేట రూరల్ : జెడ్పీ హైస్కూల్‌లో..



రాయపర్తి : ప్రభుత్వ హైస్కూల్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : సావిత్రిబాయి పూలే యువతకు ఆదర్శమని వక్తలు తెలిపారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, ఖానాపురం, దుగ్గొండి, సంగెం, పర్వతగిరి, నెక్కొండ, నల్లబెల్లి, రాయపర్తి, చెన్నారావుపేట, తదితర మండలాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలల్లో, స్కూళ్లలో, కార్యాలయాల్లో, ప్రధాన కూడళ్లలో సావిత్రిబాయి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు స్కూళ్లలో, గ్రామాల్లో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలి

- ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : బహుజనులు రాజ్యాధికార సాధన కోసం సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని రాయపర్తిలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పాపన్న విగ్రహాన్ని శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. బహుజనుల కోసం పాపన్న పోరాడినట్టు తెలిపారు. బహుజనులను ఏకతాటిపైకి తీసుకొచిచ రాజ్యాధికారం సాధించాడని గుర్తు చేశారు. పాపన్న జీవితాన్ని సమాజంలోని ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు రాంబాబుగౌడ్, తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, లేతాకుల మధూకర్‌రెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, సంది దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కోల సంపత్, బైరు యాకయ్య, కోల కొమురయ్య, జనగం శ్రీనివాస్, కోల అనిల్, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

పైపులైన్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని పీరీల సవ్వడి (రావి చెట్టు) సమీపంలోని మిషన్ భగీరథ పైపులైన్‌కు పంచాయతీ సిబ్బంది శుక్రవారం మరమ్మతు చేశారు. 'మంచినీటి పైపులోకి మురికినీరు' శీర్షికతో గత నెల 27న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీఓ శ్రీవాణి స్పందించారు. ఆమె ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది శుక్రవారం మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది మంగ సాంబయ్య, భూక్య లింగయ్య, సాదు శ్రీనివాస్, దోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెరువు నీటి విడుదల



చెన్నారావుపేట : మండలంలోని కోపాకుల చెరువు నీటిని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేశ్, చెరువు కమిటీ చైర్మన్ ఎనగందుల జయేందర్‌రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. పుట్టల పంపు, బావి సందు, పెదరాయి పంపులకు తైబందీ ఖరారు చేసినట్టు తెలిపారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బొంత సారయ్య, సుదర్శన్, మల్లారెడ్డి, భద్రయ్య, వీరస్వామి, విజయ్, భద్రయ్య, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సర్వేకు ప్రజలు సహకరించాలి

- ఎంపీడీఓ అరుంధతి

దుగ్గొండి : ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ లెక్కల అరుంధతి కోరారు. మండలంలోని తొగర్రాయిలో శుక్రవారం నిర్వహించిన సర్వేను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి మాట్లాడారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి సమాచారం అందించేలా ప్రజలు అందుబాటులో ఉండాలని సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో లోటుపాట్లు లేకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. మండలంలో సర్వే పూర్తి కావచ్చిందని చెప్పారు. శనివారం నాడు దరఖాస్తుదారులు ఇళ్ల వద్ద ఉండి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రేణుక, సూపరింటెండెంట్ రవికుమార్, శతృఘ్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వాణి, రజిని తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ అరుంధతి

సివిల్ సప్లయీస్ హమాలీలపై నిర్లక్ష్యం

వర్ధన్నపేట : సివిల్ సప్లయీస్ హమాలీల పట్ల ప్రభుత్వం, కార్మిక శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు హమాలీ కార్మిక సంఘం నాయకులు జలగం భిక్షపతి, శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీలు కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భిక్షపతి, శ్రీనివాస్ మాట్లాడారు. రెండేళ్లకోసారి హమాలీల కూలి రేట్లు పెంచాల్సి ఉండగా ప్రభుత్వం, కార్మిక శాఖ ఉన్నతాధికారులు మాటల గారడీతో కాలయాపన చేస్తూ హమాలీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా వెంటనే ఒప్పందం జీఓ విడుదల చేసి కూలి పెంపును అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, శ్రీనివాస్, రవి, భుజంగం, సుమన్, సామేలు, వేణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భిక్షపతి

'నూతన' క్యాలెండర్ల ఆవిష్కరణ


సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, నెక్కొండ, ఖానాపురం, నల్లబెల్లి, తదితర మండలాల్లో పలువురు నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు శుక్రవారం ఆవిష్కరించారు. వర్ధన్నపేటలో డీసీసీ బ్యాంక్ క్యాలెండర్‌ను పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా ఆవిష్కరించారు. పర్వతగిరిలో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను నాయకులు ఆవిష్కరించగా నెక్కొండ, నల్లబెల్లి, ఖానాపురం మండలాల్లో పీఆర్టీయూ, యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లను ఎంఈఓలు, నాయకులు ఆవిష్కరించారు. అలాగే పర్వతగిరిలో డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఎంఈఓ ఆవిష్కరించారు.



వర్ధన్నపేట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్

భావోద్వేగాల నియంత్రణ కీలకం

గీసుకొండ : ఉన్నత స్థాయికి ఎదగాలంటే భావోద్వేగాల నియంత్రణ కీలకమని హెల్ప్ ఆర్గనైజేషన్ నోడల్ అధికారి విజయ్‌భాస్కర్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 'భావోద్వేగాల నియంత్రణ, ధ్యానం ద్వారా ఏకాగ్రత పెంపుదల' అంశాలపై శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఆ దిశగా విద్యార్థి దశలోనే భావోద్వేగాల నియంత్రణ కోసం ధ్యానం ద్వారా ఏకాగ్రత పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాజు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమణాకర్, హెల్ప్ సంస్థ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌భాస్కర్

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక





నెక్కొండ : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండల కమిటీని జిల్లా కౌన్సిలర్ బానోతు జాన్ నాయక్ ప్రకటించారు. అధ్యక్షుడిగా బానోతు బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా డి.కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా పి.యాదగిరి, రేణుక, కార్యదర్శులుగా జి.కిరణ్, జి.రజితదేవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాన్‌నాయక్ మాట్లాడారు.

వ్యాసరచన పోటీలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక (టీడీవీవీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. స్వామి వివేకానంద జీవిత చరిత్రపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 11 వరకు రిజిస్టర్ పోస్టు ద్వారా బట్టు సాంబయ్య, టీడీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇంటి నంబర్: 1–83, పోస్టు రంగాపురం, మండలం నల్లబెల్లి, జిల్లా వరంగల్–506350 చిరునామకు పంపించాలని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు శాలువాతో ఘనంగా సత్కరిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 9959494937 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

హాస్టళ్ల సమస్యల పరిష్కారంలో విఫలం


- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవేందర్

నర్సంపేట : సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలోని బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం దేవేందర్ మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 25 రోజులుగా సమ్మె చేస్తుండడంతో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక విద్యాబోధన కుంటుపడిందని, కేజీబీవీల్లో విద్యార్థులు వేదనకు గురౌతున్నారని చెప్పారు. ఎంఈఓ, డీఈఓ కార్యాలయాల్లోనూ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతోపాటు గురుకుల సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేశ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దేవేందర్, నాయకులు

తల్లిదండ్రులను పూజించాలి



సంగెం : ప్రతిఒక్కరూ తల్లిదండ్రులను పూజించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని తిమ్మాపూర్‌లో స్థానిక సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి అతడి తండ్రి చేరాలు విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ధర్మారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం చేరాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కుమారస్వామి తండ్రి జ్ఞాపకంగా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సారంగపాణి, సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, వీరాచారి, మన్సూర్ అలీ, బాలకృష్ణ, గోవర్దన్, సంపత్, శ్రీనివాస్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.